క్లుప్తంగా

చదువుతోనే బంగారు భవిష్యత్



ఖిల్లాఘనపురం: విద్యార్థులు ఉన్నత చదవులు చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా హ్యూమన్ రైట్స్ చైర్మన్ బాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సోళీపురం ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు తదితర సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే ఉపాధ్యాయులు చెప్పే విషయాలను జాగ్రత్తగా నేర్చుకుని మంచి అలవాట్లను పాటించాలన్నారు. సమాజంలో ఉన్నత చదువుల వల్లనే గుర్తింపు వస్తుందని సూచించారు. పేదరికం, కుటుంబ పరిస్థితులు ఎలా ఉన్న చదువుకు దూరం కాకుండా చూసుకోవాలన్నారు. మంచి కార్యక్రమంలో రఘువర్ధన్‌రెడ్డి, నరసింహారెడ్డి, హైమద్, అంజనేయులు, చెన్నయ్య, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

పంటల పరిశీలన



పెబ్బేరు: మండలంలోని బునాదిపూర్ శివారలో సాగు చేసిన వరి పంటలను శుక్రవారం వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఓ చంద్రమౌళి మాట్లాడుతూ యాసంగిలో వరి, మినుములు, వేరుశనగ పంటల తెగుళ్లతో రైతులు జాగత్తగా ఉండాలని, అలాగే వరిలో కాండం తొలుచు పురుగు ఉధృతి ఎక్కువ ఉందని, నివారణకు ఎకరాకు 400 గ్రాముల కార్‌టాప్ హైడ్రోక్లోరైడ్, జింకు లోప నివారణ ఎకరాకు 250 గ్రాముల చిలమీన్ జింకు స్ప్రే చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విస్తరణ అధికారి నరేష్, రైతులు కురుమన్న, శేఖర్, దశరథగౌడ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

దర్గా షరీఫ్‌లో ప్రత్యేక ప్రార్థనలు



మదనాపురం: మండలంలోని దుప్పల్లి అబ్దుల్ రహీం ఉర్సును భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. శుక్రవారం రాత్రి దీపాలంకరణను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈకార్యక్రమానికి తాండూర్ పీఠాధిపతులు అబ్దుల్ సబేర్‌పాషా, అజిత్ పాష ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఆయా ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు దర్గా షరీఫ్‌కు మొక్కులు తీర్చుకొని ఫాతేలు సమర్పించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా విడివి సత్రాలు, అన్నదానం, తాగునీటి వసతులు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకుల బృందం తెలిపారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి



కొత్తకోట: మన్సిపాలిటీలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులకు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సీసీరోడ్డు, డ్రెయినేజీ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పి.సుకేశిని, కమిషనర్ వెంకటేశ్వర్లు, వైస్ చైర్‌పర్సన్ జయమ్మ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పి.విశ్వేశ్వర్, డాక్టర్ పీజే బాబు, గాడీల ప్రశాంత్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బాబురెడ్డి, ప్రసన్నలక్ష్మి, నిర్మలమ్మ, అయ్యన్న, మిషేక్, శ్రీనివాస్‌జీ, రవీందర్‌రెడ్డి, శాంతిరాజ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

32,990 మందికి కంటి పరీక్షలు

● కలెక్టరేట్‌లో కొనసాగిన శిబిరం

వనపర్తి క్రైం: జిల్లాలోని 28 కేంద్రాల్లో రెండోవిడత కంటివెలుగు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. శుక్రవారం సమీకృత కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన శిబిరాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ప్రారంభించారు. అన్నిశాఖల సిబ్బంది, పోలీస్ అధికారులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 193 మంది ఐడీఓసీ సిబ్బంది, 123 మంది పోలీసు సిబ్బంది పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి అద్దాలు, మందులు పంపిణీ చేసినట్లు సిబ్బంది తెలిపారు. ఇదిలా ఉండగా శుక్రవారం వరకు జిల్లావ్యాప్తంగా 32,990 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఇందులో 5,028 మందికి కంటి అద్దాలు పంపిణీ చేయగా.. 4,026 మందికి 15 రోజుల్లో ఇళ్ల వద్దకే పంపిణీ చేయనున్నట్లు వివరించారు. అలాగే 2,275 మందికి శస్త్రచికిత్సలు అవసరమని నిర్ధారించారు. కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో ఏఎస్పీ షాకీర్ హుస్సేన్, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, డఎంహెచ్ఓ డా. రవిశంకర్, ఏఓ డా. సాయినాథ్‌రెడ్డి, డీపీఆర్ఓ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'పై అవగాహన కల్పించాలి

కొత్తకోట: 'కంటివెలుగు'పై ప్రజలకు అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండలంలోని పాలెం, నిర్వేన్‌లో కొనసాగుతున్న శిబిరాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకునేలా గ్రామ, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామకమిటీ చూడాలన్నారు. అవసరం ఉన్న వారికి మందులు, అద్దాలు అందజేస్తారని వివరించారు. గ్రామాల్లో కొనసాగుతున్న శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయనవెంట ఎంపీడీఓ శ్రీపాద, ఆయా గ్రామాల సర్పంచ్‌లు రాధ, విశ్వనాథం, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు ఉన్నారు.



నిర్వేన్ శిబిరంలో వైద్యసిబ్బందితో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కంటి పరీక్షలు చేయించుకుంటున్న అదనపు కలెక్టర్ వేణుగోపాల్

అందరి సహకారంతోనే అభివృద్ధి

ఆత్మకూర్: కొత్తగా ఏర్పడ్డ ఆత్మకూర్ మున్సిపాలిటీలో ప్రజల సహకారంతోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చైర్‌పర్సన్ గాయత్రి, వైస్ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయంలో పాలక మండలి ఏర్పడి మూడేళ్లు పూర్తి చేసుకుని నాల్గో ఏడాదిలోకి వచ్చిన సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి సహకారంతో పట్టణంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూసిన రోడ్డు విస్తరణ పనులను విజయవంతంగా చేపట్టామని, అలాగే రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీలు, రూ.కోట్లు వెచ్చించి సీసీరోడ్లు, విద్యుద్దీకరణ, పార్కులు, క్రీడాప్రాంగాణాలు, హరితహారం కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టామని తెలిపారు. పారిశుద్ధ్యం విషయంలో ఆత్మకూర్ మున్సిపాలిటీకి రాష్ట్రస్థాయిలో ఏడో స్థానం, ఉమ్మడి జిల్లాలో మొదటి స్థానం లభించిందన్నారు. ఇదేస్ఫూర్తితో అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, ప్రజలందరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో కమిషనర్ రమేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవియాదవ్, కౌన్సిలర్లు చెన్నయ్య, మండ్లరామకృష్ణ, పోషన్న, తబస్సూంమోసీన్, యాదమ్మ, మాజీ వార్డుసభ్యుడు గడ్డమీది శ్రీనివాసులు, కోఆప్షన్ సభ్యుడు రియాజ్‌అలీ, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



కేక్ కట్ చేస్తున్న చైర్‌పర్సన్ గాయత్రి

ప్రమాదవశాత్తు గుడిసె దగ్ధం



కాలి బూడిదైన గుడిసె

పాన్‌గల్: మండలంలోని తెల్లరాళ్లపల్లితండాలో ప్రమాదవశాత్తు నివాస గుడిసె దగ్ధమైన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. తండావాసులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన చిలికి దివ్యాంగుడైన కుమారుడుతో కలిసి గుడిసెలో నివసిస్తున్నారు. ప్రాథమిక పాఠశాల సమీపంలో ఉన్న నివాస గుడిసెలో ఆకస్మాత్తుగా మంటలు వ్యాపించి దగ్ధమైందని బాధితులు పేర్కొన్నారు. ఆ సమయంలో గుడిసెలో ఎవరు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. చుట్టుపక్కల వారు గమనించి నీటితో మంటలను ఆర్పి పరిసరాలకు మంటలు వ్యాపించకుండా నిరోధించారు. ఈ ఘటనలో వంట సామగ్రి, దుస్తులు, క్వింటాళ్ల బియ్యం కాలి బూడిద అయినట్లు వారు పేర్కొన్నారు. దాదాపుగా రూ. 50 వేలకు పైగా నష్టం జరిగిందన్నారు. షార్ట్ సర్క్యూట్ ద్వారా మంటలు వ్యాపించాయా లేక ఇతరులు ఎవరైనా నిప్పు పెట్టారా అనే విషయం తెలియాల్సి ఉందన్నారు. ఈ విషయాన్ని సర్పంచ్ శాంతమ్మ రెవెన్యూ అధికారులకు తెలియపర్చడంతో ఆర్ఐ తిరుపతయ్య తండాకు చేరుకొని పంచనామా నిర్వహించి నివేదికను తహసీల్దార్‌కు అందజేస్తామన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు బాల్యానాయక్, సర్పంచ్ శాంతమ్మ అధికారులను కోరారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టండి

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలో ఇష్టానుసారంగా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి బుచ్చిబాబుగౌడ్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్, మండల ప్రధాన కార్యదర్శి అంజనేయులు ముదిరాజ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రానికి సమీపంలో ఉన్నత పిల్లి వాగు వద్ద డంపు చేసిన ఇసుక విషయమై తహసీల్దార్ భానుప్రకాష్‌కు ఫిర్యాదు చేసినా పిల్లి వాగు నుంచి ఇసుక రవాణా అడ్డుకోవట్లేదని మండిపడ్డారు. తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న పిల్లి వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. వాగు వద్ద సుమారు 200 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డంపు చేసి ఉందన్నారు. ఈ విషయమై రెండు రోజుల క్రితం ఫిర్యాదు చేయగా డిప్యూటీ తహసీల్దార్ పరమేశ్వర్ వచ్చి పరిశీలించారన్నారు. ఇసుక తరలింపు కోసం ఎవరికి అనుమతులు ఇవ్వలేదని చెప్పిన తహసీల్దార్ వెంటనే ఇసుక డంపును సీజ్ చేసి కేసున మోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల ప్రధ్యాన కార్యదర్శి పురుషోత్తం, ఆనంద్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌తో మాట్లాడుతున్న బీజేపీ నాయకులు


వైఎస్సార్‌టీపీ బలోపేతానికి కృషి

అమరచింత: వైఎస్సార్ టీపీ జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్‌గా అమరచింతకు చెందిన సైకిల్ కురుమన్న, ముస్లింమైనార్టీ సెల్ కన్వీనర్‌గా పట్టణానికి చెందిన ఎండీ మైనోద్దిన్‌ను ఎన్నుకున్నట్లు జిల్లా నాయకులు తెలిపారు. వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు లింగారెడ్డి జశ్వంత్‌రెడ్డి చేతుల మీదుగా ఆయా విభాగాల కన్వీనర్లకుగా నియామక పత్రాలను అందించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మక్తల్ నియోజక వర్గంలో పార్టీ ఎదుగుదలతో పాటు జిల్లా వ్యాప్తంగా పార్టీని పరిచయం చేస్తు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజలతో కలిసి ఉద్యమాలు నిర్వహించేందకు ప్రణాళిక సిద్ధంగా ఉన్నామమన్నారు.

దశాబ్ది మహాసభను విజయవంతం చేయాలి

వనపర్తి టౌన్: విద్యాశాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పదేళ్లుగా పని చేస్తున్న సీఆర్పీల హక్కుల సాధన కోసం ఈనెల 29న హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించే దశాబ్ది మహాసభను విజయవంతం చేయాలని సీఆర్పీల జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సభకు విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి, సీఆర్పీల గౌరవ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పల్లా రాజశేఖర్‌రెడ్డి తదితర శాఖల మంత్రులు, అధికారులు హాజరవుతారని వెల్లడించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రమేష్, కోశాధికారి బాలవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో విఫలం



అమరచింత: భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ ప్రగతి శీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు అన్నారు. మండలంలోని మస్తీపురంలో ఫిబ్రవరి 1న కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్లను శుక్రవారం విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రకటించినట్లుగా భవన నిర్మాణ కార్మికులందరికి ఉచితంగా మోటర్ సైకిల్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో మన్యం, కురుమన్న, శ్రీను, నాగరాజు, మనోహర్, వెంకటేష్, కురుమన్న, దేవన్న, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఉద్యోగులకు సన్మానం

కొత్తకోట: గణతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తకోట మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఉద్యోగులు కృపయ్య, రమేష్‌నాయక్ కలెక్టర్ షేక్ యాస్మిన్‌బాషా చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగులుగా అవార్డులు అందుకున్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయేజ్ ఆధ్వర్యంలో అవార్డు పొందిన మున్సిపల్ ఉద్యోగులను పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. రానున్న రోజుల్లో మంచి సేవలు అందించి మరెన్నో ఉత్తమ అవార్డులు అందుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో గొల్లబాబు, ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి, రాములుయాదవ్, శ్రీకాంత్, రాజవర్ధన్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



నిరంతర విద్యుత్ కోసం సబ్‌స్టేషన్ ముట్టడి

పెబ్బేరు రూరల్ (శ్రీరంగాపురం): రైతులకు 24 గంటల పాటు కరెంటు ఇవ్వాలని మండల కాంగ్రెస్ పార్టీ రైతు కమిటీ అధ్యక్షుడు పశుల రాముడుయాదవ్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సబ్‌స్టేషన్ ముట్టడించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు 24 కరెంటు ఇస్తామని అధికారంలోకి వచ్చిన కేసీఆర్ నేడు వాగ్దానాన్ని తుంగలో తొక్కారని ఎద్దేవా చేశారు. గ్రామాల్లో కరెంటు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి దాపరించిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు ఉచిత కరెంటు ఇస్తామని చెప్పి ఇప్పుడు ఇంటి బిల్లుతో పాటు సాగుకు వాడే మోటార్లకు కూడ బిల్లులను ఇష్టారాజ్యంగా వేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లను పెట్టడానికి వ్యతిరేకించిన కేసీఆర్ ఇప్పుడు ట్రాన్స్‌ఫార్మర్లకే మీటర్లను పెట్టాలని అధికారులను ఆదేశించడం ఏంటని ధ్వజమెత్తారు. అలాంటి చర్యలను వెంటనే నిలిపివేయాలన్నారు. లేకపోతే కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని హెచ్చరించారు. అనంతరం ట్రాన్స్‌కో అధికారులకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో గోవిందు, మద్దిలేటి, రామరాజు, బొక్కలయ్య, కురుమయ్య, భీసన్న, నరసింహ, శ్రీను, కృష్ణ, నవీన్, బాలరాజు, రాంచందర్, బాలు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ట్రాన్స్‌కో అధికారులకు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ప్రతి గ్రామంలో ఈతవనాలు పెంచాలి



గ్రామాల అధ్యక్షులకు ఎంపిక పత్రాలు ఇస్తున్న జిల్లా అధ్యక్షుడు తదితరులు

ఖిల్లాఘనపురం: జిల్లాలోని ప్రతి గ్రామంలో ఎకరం ప్రభుత్వ భూమిని కేటాయించి ఈత చెట్లను పెంచాలని జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు పలుస శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని అప్పారెడ్డిపల్లిలో మండల స్థాయి గౌడ సంఘం సమావేశాన్ని మండల అధ్యక్షుడు గోద అంజనేయులుగౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్లుగీత కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, గౌడలు సమావేశాలు నిర్వహించుకోవడానికి మండల కేంద్రంలో గౌడ సంఘం సమావేశ భవనం నిర్మించాలన్నారు. గీత కార్మికులకు టూవీలర్ వాహనాలను అందించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహ ఏర్పాటుకు అందరూ కృషి చేయాలన్నారు. అనంతరం పలు గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులను జిల్లా అధ్యక్షుడి సమక్షంలో ఎన్నుకున్నారు. అప్పారెడ్డిపల్లి అధ్యక్షుడిగా బుర్ర మల్లగౌడు, ప్రధాన కార్యదర్శిగా బుర్ర రవిగౌడు, మహిళా అధ్యక్షురాలిగా మారెపల్లి అంజలమ్మ, మామిడిమాడ అధ్యక్షుడిగా సామల రవీందర్‌గౌడు, ప్రధాన కార్యదర్శిగా ఎద్దుల రాజుగౌడు, మహిళా అధ్యక్షులుగా బత్తుల నాగమణెమ్మ, పర్వతాపురం అధ్యక్షుడిగా జావాజి స్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శిగా సుంకరి మల్లేష్, మహిళా అధ్యక్షులుగా నిర్మల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కృష్ణయ్యగౌడ్, భగవంతుగౌడ్, మన్నెంగౌడ్, బాలాంజనేయులుగౌడ్, శ్రీనువాస్‌గౌడు, శంకర్‌గౌడు, సురేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత



రంగాపూర్‌లో బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న తోటి స్నేహితులు

పాన్‌గల్: మండలంలోని తెల్లరాళ్లపల్లిలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న పారిశుద్ధ్య కార్మికుడు కుర్మయ్య కుటుంబానికి గ్రామంలోని లిటిల్ స్టార్స్ హైస్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందం కలిపి శుక్రవారం రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఆంజనేయులు, ప్రిన్సిపాల్ శేఖర్‌యాదవ్ మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటూ వారి పిల్లల చదువుకు సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. పారిశుద్ధ్య కార్మికుడు కరోనా సమయంలో చేసిన సేవలను కొనియాడారు.

రంగాపూర్‌లో..

పెబ్బేరు: మండలంలోని రంగాపూర్ చెందిన బెర్కి శివ మృతి చెందడంతో తోటి స్నేహితులు శుక్రవారం బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందజేశారు. 2008–09 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న తమ మిత్రుడు గుండె పోటుతో మృతిచెందడంతో బాధించిందని వారు తెలిపారు. బాధిత కుటుంబానికి రూ.31 వేల ఆర్థికసాయం చేయడంతో పాటు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో నరేష్, యాదగిరి, భాస్కర్, రమేష్, వేణు, శ్రీఖర్, నరసింహ, దశరథ తదితరులు పాల్గొన్నారు.

పాడి రైతుల అభ్యున్నతే ముఖ్యం

గోపాల్‌పేట: పశు వైద్య కళాశాల రాజేంద్రనగర్ వెటర్నరీ యూనివర్సిటీ, జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గోపాల్‌పేట మండలంలో శుక్రవారం ప్రత్యేక పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. యూనివర్సిటీ ట్రెయినీ వైద్యులు, వెటర్నరీ అధికారులు తాడిపర్తి, చాకల్‌పల్లి, గోపాల్‌పేటలో 530 పశువులకు నట్టల నివారణ మందు, 320 పశువులకు గర్భకోశ చికిత్స, 14 పశువులకు శస్త్ర చికిత్స, 160 పశువులకు సాధారణ ఆరోగ్య సమస్యలకు చికిత్స నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ భార్గవి, వైస్ ఎంపీపీ శేఖర్, సర్పంచ్‌లు శ్రీనివాసులు, వసంత, ప్రొఫెసర్ ఉదయ్‌కుమార్, పశువైద్యాధికారి ఆంజనేయులు, ట్రెయినీ డాక్టర్లు, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జీవ హింస నేరం


పశువైద్య శిబిరం అనంతరం పశువైద్య డాక్టర్లు గోపాలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చాకల్‌పల్లి, తాడిపర్తి పాఠశాలల్లో విద్యార్థులకు జంతు హింసపై అవగాహన కల్పించారు. మూగజీవాలను హింసించకూడదని సూచించారు.



గోపాల్‌పేటలో పశువులకు చికిత్స చేస్తున్న డాక్టర్లు

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

ఆత్మకూర్: అంగన్‌వాడీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి శ్రీహరి, జిల్లాసహాయ కార్యదర్శి రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ టీచర్లు నిరసన తెలిపి పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సీడీపీఓకు అందజేశారు. అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, ఈఎస్ఐ, చట్టబద్ధ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు భారతీయుడు, వనజ, రాణి, సంధ్య, నాగేంద్రమ్మ, కవిత, రేవతి ఉన్నారు.



నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ ఉద్యోగులు

బీజేపీ, బీఆర్ఎస్‌లకు గుణపాఠం తప్పదు

ఆత్మకూర్: రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 6 నుంచి చేపట్టనున్న హాత్‌సే హాత్ జోడో యాత్రను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగరాజుగౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని బాలకిష్టాపూర్‌లో ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పాదయాత్ర చేపట్టి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని గుర్తుచేశారు. అదే ఉత్సాహంతో రేవంత్‌రెడ్డి ముందుకెళ్తున్నారని తెలిపారు. రాహుల్‌గాంధీ చేపడుతున్న భారత్ జోడో యాత్రకు ప్రజల నుంచి వచ్చిన విశేష స్పందనతోనే హాత్‌సే హాత్‌జోడో యాత్రను చేపడుతున్నామన్నారు. బీజేపీ, టీఆర్ఎస్ ప్రభుత్వాల విధానాలపై ప్రజలు తీవ్ర అసహనంతో ఉన్నారని, ఇంటింటికి వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు విభేదాలను పక్కనబెట్టి ముందుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో అయ్యూబ్‌ఖాన్, తులసీరాజ్, రహ్మతుల్లా, పరమేష్, నల్గొండ శ్రీను, రహ్మతుల్లా, హుస్సేన్‌మియ్యా, గంగ్యానాయక్, అనిత, పాష, ఆలీ, చిరంజీవి, మహేష్, జహంగీర్, చాంద్‌పాష, అరుణ్, మహేందర్, శ్యామ్, తౌఫీక్, విష్ణు తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న నాగరాజుగౌడ్

మత్స్యకారుల భవన నిర్మాణానికి భూమిపూజ

కొత్తకోట: మండలంలోని కనిమెట్టలో నూతనంగా నిర్మించనున్న మత్స్యకారుల భవన నిర్మాణం కోసం శుక్రవారం ఎంపీపీ గుంత మౌనిక భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సూచన మేరకు ఎంపీపీ నిధుల నుంచి మత్స్యకారుల కోసం భవనాన్ని నిర్మించనున్నట్లు ఎంపీపీ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ గాదం రాణి, బీఆర్ఎస్ నాయకులు గుంత మల్లేష్, పరమేష్, కోటేశ్వర్‌రెడ్డి, పరశురాములు, మంజుల, భాగ్యలక్ష్మి, శ్రీను, దేవన్న ఉన్నారు.

